


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

నిజానికి రాయల్ స్వరం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 166 | బుధవారం 25 - 2 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 166 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 25 WDNESDAY february 2026 | PAGES : 8 | Rs :2-00

# కల్తీ నెయ్యి వ్యవహారంలో దోషులకు శిక్షపడాల్సిందే

- ఆనాటి బోర్డును జగన్ ఎందుకు వెనకేసుకొస్తున్నారు
- రసాయనాలతో కల్తీ నెయ్యి సరఫరా జరిగిందని రుజువయ్యింది
- అసెంబ్లీలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్



అమరావతి: కల్తీ నెయ్యి వ్యవహారంలో దోషులు ఎవరైనా సరే శిక్ష పడాల్సిందేనని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై శాసనసభలో జరిగిన లఘు చర్చలో ఆయన మాట్లాడారు.

కల్తీనెయ్యిలో ఏ రసాయనాలు వాడారో ఆ పెరుమాళ్లకే తెలియాలి. జంతు సంబంధ రసాయనాలు ఉన్నాయని ఎన్‌డీడీబీ రిపోర్టు చెప్పింది. అది నెయ్యే కాదని సీబీఐ రిపోర్టు ఇచ్చింది. ఇది ధర్మానికి సంబంధించిన విషయం. సకల మతాలను గౌరవించడం ఈ దేశ సంస్కృతి. తితిదే పాత బోర్డును జగన్ ఎందుకు వెనకేసుకొస్తున్నారు? అంటే ఆయనకూ భాగం ఉన్నట్టే కదా?' అని పవన్ అన్నారు. శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో నెయ్యి ఉపయోగించలేదని ఇప్పటికే తేలిపోయిందన్నారు. నెయ్యిలో రసాయనాలు కలవలేదని వైసీపీ అబద్ధాలు చెబుతోందని.. అందుకే తాము వివరణ ఇవ్వాల్సి వచ్చిందని పవన్ తెలిపారు. కల్తీ నెయ్యి తయారీలోనూ సృజనాత్మకత చూపించారని.. నెయ్యి కావాలంటే పాల నుంచే కాదు రసాయనాల నుంచీ తయారు చేయొచ్చని నిరూపించారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వాధినేత తప్పుచేశారని తానెక్కడా చెప్పలేదని.. అప్పటి టీటీడీ పాలకమండలి తన బాధ్యత నిర్వహణలో విఫలమైందని విమర్శించారు. తాము ఏ ఒక్కరిపైనా ఆరోపణలు చేయడం లేదని.. జగన్ నియమించిన బోర్డు హయాంలోనే తప్పు జరిగిందని డిప్యూటీ సీఎం అన్నారు. నాటి టీటీడీ బోర్డు సభ్యులను మాజీ సీఎం జగన్ ఎందుకు వెనకేసుకొస్తున్నారని ప్రశ్నించారు. 'దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవచ్చని జగన్ చెబితే సరిపోయేది.. వెనకేసుకొస్తున్నారంటే మీకూ భాగస్వామ్యం ఉన్నట్టే కదా?' అని అనుమానం వ్యక్తం చేశారు పవన్. అసలు నెయ్యిలో రసాయనాలు కలవలేదని వైసీపీ నేతలు చెప్పడమేంటని నిలదీశారు. ప్రసాదాన్ని అపవిత్రం చేసేందుకు కుట్ర జరిగిందని సిట్ తేల్చిందని చెప్పారు. నచ్చిన వారికి కాంట్రాక్టులు ఇచ్చుకునేందుకు నిబంధనలు సడలించారని పవన్ ఆరోపించారు.రూ.20 కోట్ల లడ్డూలు రసాయనాల నెయ్యితో తయారైనట్టు తేలిందని, రసాయనాలతో తయారైన లక్ష లడ్డూలను అయోధ్యకు పంపారని ఈ సందర్భంగా పవన్ తెలిపారు. కల్తీ నెయ్యి కేసులో దోషులెవరైనా శిక్ష పడాల్సిందేనని స్పష్టం చేశారాయన. ఆ నెయ్యిలో.. ఏ రసాయనాలు ఉన్నాయో శ్రీవారికే తెలియాలన్నారు డిప్యూటీ సీఎం. నెయ్యిలో జంతు సంబంధ రసాయనాలు ఉన్నాయని ఎన్‌డీడీబీ రిపోర్టు ఇచ్చిందని.. అది అసలు నెయ్యే కాదని సీబీఐ సిట్ రిపోర్ట్ ఇచ్చిందని తెలిపారు. ఇది స్వామివారికి కాకుండా ఇతర ఏ మతానికి జరిగినా దేశం గగ్గోలు పెట్టేదని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# భారత్‌ను అమెరికాకు అమ్మేశారు

### అమెరికాకు తలొగ్గిన ప్రధాని మోడీ: మరోమారు విమర్శలు గుప్పించిన రాహుల్



భోపాల్: భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై విమర్శల దాడి చేశారు. మోదీ రాజీపడ్డారని, అమెరికా ఒత్తిడికి తలవంచారని ఆరోపించారు. భోపాల్‌లో మంగళవారంనాడు జరిగిన కాంగ్రెస్ కిసాన్ మహాచౌపాల్ కార్యక్రమంలో మాట్లాడుతూ, దేశాన్ని అమ్మేశారని, భారతీయుల డాటాను అమెరికా చేతిలో పెట్టారని మోదీని విమర్శించారు. 'వ్యవసాయం, వ్యవసాయ ఉత్పత్తులతో ముడిపడిన కారణంగా అమెరికాతో వాణిజ్య ఒప్పందం నాలుగు నెలలుగా నిలిచిపోయింది. పార్లమెంటు ప్రసంగంలో కేవలం ఆర్మీ మాజీ చీఫ్ నవరణెళి గురించే నేను మాట్లాడలేదు. నా ప్రసంగం పూర్తికాగానే సొంత మంత్రులను కూడా సంప్రదించ కుండా మోదీ ట్రంప్‌తో మాట్లాడారు. మహిళా ఎంపీలు దాడి చేయాలనుకున్నారంటూ అబద్ధాలు చెప్పారు. దానికి బదులుగా అమెరికాతో డీల్‌కు రెడీగా ఉన్నట్టు ఆయన సూటిగా చెప్పి ఉండవచ్చు. మోదీ కళ్లలో భయం స్పష్టంగా కనిపించింది' అని రాహుల్ అన్నారు.అమెరికా సుప్రీంకోర్టు తీర్పుతో ఆదేశంతో ట్రేడ్ ఒప్పందాలను వదులుకోవాలని ఇతర దేశాలు నిర్ణయం తీసుకుంటే, మోదీ మాత్రం మౌనంగా ఉండిపోయారని రాహుల్ విమర్శించారు. 'ఇదే వేదిక నుంచి మోదీని సవాలు చేస్తున్నాను. డీల్‌పై అమెరికా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినందున ఆ దేశంతో వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలి. ట్రంప్ ఒత్తిడి కారణంగానే డీల్‌ను మోదీ రద్దు చేసుకున్నారు. భారతదేశం అత్యధిక జనాభా కలిగిన దేశం. డాటా కూడా పెద్దదే. కానీ మోదీ మన డాటాను అమెరికాకు ఇచ్చేశారు. ఆయన మీద ఒత్తిడి లేకపోతే ఆ పని చేసేవారు కాదు. తన ప్రతిష్ట, రాజకీయ భవిష్యత్తును కాపాడుకునేందుకు దేశాన్ని ఆయన అమ్మేశారు' అని మోదీపై రాహుల్ తీవ్ర విమర్శలు చేశారు.

# రేవంత్... ఆ రోజులు దగ్గర్లోనే ఉన్నాయి: కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు




హైదరాబాద్: జైలులో ఉన్న మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పరామర్శించిన అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. "జైళ్లు మాకు కొత్త కాదు, ఉద్యమ సమయంలోనే బాల్క సుమన్ ఆరు నెలలు జైలులో ఉన్నారు. గుర్తుపెట్టుకో రేవంత్ రెడ్డి... నువ్వు మళ్ళీ చిప్పకూడు తినే రోజులు దగ్గరలోనే ఉన్నాయి" అని హెచ్చరించారు.పోలీసు యంత్రాంగం తీరును కేటీఆర్ తప్పుపడుతూ.. "డీజీపీ చెప్పిన 'ఖాకీ బుక్' ఏమైంది? పోలీసుల బట్టలు ఊడదీసి కొడతామన్న వారిపై కేసులు ఎందుకు పెట్టడం లేదు?" అని ప్రశ్నించారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ కలిసి ప్రతిపక్షాలపై వివక్ష చూపుతున్నాయని మండిపడ్డారు. అధికారం శాశ్వతం కాదని, రెండేళ్లలో కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. చట్టాన్ని తుంగలో తొక్కే ఏ ఒక్కరినీ వదిలిపెట్టకుండా భవిష్యత్తులో శిక్షిస్తామని కేటీఆర్ ఘాటుగా వ్యాఖ్యానించారు.



రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# అపర భగీరథుడు మన చంద్రన్న...




రాయల్ జర్నలిజం ( దర్శి) ఫిబ్రవరి 24 :
మన ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసి సిరులు కురిపించేందుకు విచ్చేస్తున్న అపర భగీరథుడు ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు హృదయపూర్వక సాదర స్వాగతం సుస్వాగతం ............మీ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ . వెలిగొండ ప్రాజెక్టు ద్వారా ప్రకాశం జిల్లాను సస్యశ్యామలం చేస్తున్న అపరభగీరథుడు బాబు స్వాగతం - సుస్వాగతం. - భగీరథుడు గంగను భూమి మీదకు తెచ్చినట్టు మన పురాణాలు చెబుతుంటే.. గోదావరి-కృష్ణా నదులను అనుసంధానం చేసి, గోదావరి జలాలను కృష్ణాకు మళ్ళించిన అపర భగీరథుడు మన చంద్రన్న.- ప్రకాశం జిల్లాలోని కరువు నేలపై జల సిరులు కురిపిస్తున్న చంద్రబాబుకు మా కృతజ్ఞతాభినందనలు.

- వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నీటిని వెనుకబడిన దొనకొండ ప్రాంతానికి పారిస్తూ ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తున్న అపర భగీరథుడు చంద్రబాబు నాయుడు కి ధన్యవాదములు.
- ఎన్నో ఏళ్ళుగా కరువు కోరల్లో అల్లాడుతున్న దర్శి నియోజకవర్గ ప్రజల సాగు, తాగునీరు కష్టాలు వెలిగొండ ప్రాజెక్టు ద్వారా తీరబోతున్నాయి.
- బీడుబారిన భూముల్లో మళ్ళీ జలకళ కనిపించబోతుంది. దశాబ్దాల కాలంగా ఈ ప్రాంత ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్న ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించబోతుంది.
- మరోవైపు వెలిగొండ ప్రాజెక్టు వల్ల... దొనకొండ పారిశ్రామిక హబ్ గా మారబోతుంది.
- మొత్తంగా వెనుకబడిన ప్రకాశం జిల్లాకు వెలిగొండ ప్రాజెక్టు సిరులు కురిపించబోతుంది.
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే.. వెలిగొండ ప్రాజెక్టుకు మొదటి ప్రాధాన్యతనిచ్చి, త్వరితగతిన పనులు పూర్తి చేసి, వెనుకబడిన ప్రకాశం జిల్లా ప్రజల చిరకాల కోరిక తీర్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఈ ప్రాంత ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారు.
- గత ప్రభుత్వం కేవలం కమీషన్ల కోసం ప్రాజెక్టును పక్కనపెడితే.. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా త్వరితగతిన ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయబోతున్నారు.
- చంద్రబాబు నాయుడు విజనరీ లీడర్ షిప్ కు ఇదే తార్కాణం.

# జనసేన పార్టీ ఉద్యమి పై అవగాహన సదస్సు



రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 24:
జనసేన పార్టీ సభ్యత్వ నమోదులో బాపట్ల జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంచాలని ఉంగుటూరు ఎమ్మెల్యే, బాపట్ల పార్లమెంటు జిల్లా జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ సమన్వయకర్త పత్సమట్ల ధర్మరాజు చెప్పారు. మంగళవారం పట్టణంలోని గౌతమి గ్రాండ్ హోటల్ నందు జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో వీర మహిళలు, నాయకులు, జనసైనికులతో జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈనెల 26వ తేదీ నుండి మార్చి 10వ తేదీ వరకు జరగబోయే సభ్యత్వ నమోదు కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఈ నెల 15న పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి తనవంతుగా రూ 2 కోట్లు ఇచ్చి ఉద్యమి సభ్యత్వం తీసుకొని ప్రారంభించారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో విధ్వంసకర రాక్షస పాలన జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో రోడ్లు పోర్చటానికి కొత్త రోడ్లు వేయటానికి వేలకోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామన్నారు. సాదిక్ (వాలంటీర్) ప్రదాత్ కార్యక్రమంలో భాగంగా ఉద్యమి సభ్యత్వ నమోదు చేపట్టామని తెలిపారు. 90 వేల పైచిలుకు సభ్యత్వాలతో ప్రారంభమైన జనసేన క్రియాశీలక సభ్యత్వం నేడు 12 లక్షల సభ్యత్వాలు నమోదు జరిగాయన్నారు. పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై సమాజంలో మార్పు కాంక్షించేవారు సభ్యత్వం నమోదు చేసుకోవాలని కోరారు. అనంతరం ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలనుకు అనుగుణంగా ప్రజల్లోకి వెళ్తున్నామని తెలిపారు. ప్రజల కోసం నిరంతరం తపన పడే పవన్ కళ్యాణ్ కు రోజురోజుకు ప్రజల్లో ఆదరణ మరింత పెరుగుతుందన్నారు. పార్టీలో సభ్యత్వం చేసుకున్న కార్యకర్తలు ప్రమాదాల బారినపడి ప్రాణాపాయం జరిగితే రూ 5 లక్షల బీమా, పాక్షికంగా అంగవైకల్యం జరిగితే రూ 2 లక్షల బీమా వర్తిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్, తూర్పు సత్రం చైర్మన్ గుంటుపల్లి తులసి కుమారి, జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా దేశం సమగ్ర అభివృద్ధి సాధించగలదు

రాయల్ జర్నలిజం (గుంటూరు) ఫిబ్రవరి 24 :ఇంటర్నేషనల్ ఉమెన్ సమ్మిట్ కార్యక్రమంలో డా గొట్టిపాటి లక్ష్మీ ఈరోజు గుంటూరులోని కె ఎల్ యూనివర్సిటీ లో నిర్వహించిన అంతర్జాతీయ ఉమెన్ సమ్మిట్ కార్యక్రమంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా మహిళా సాధికారత, నాణ్యమైన విద్య, ఆరోగ్య పరిరక్షణ, ఆర్థిక స్వావలంబన మరియు రాజకీయాల్లో మహిళల పాత్ర వంటి కీలక అంశాలపై ఆమె సవివరంగా మాట్లాడారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అపారమని, ప్రతి మహిళ తనలోని ప్రతిభను గుర్తించి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆమె ప్రేరణనిచ్చారు.మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా దేశం సమగ్ర అభివృద్ధి సాధించగలదని పేర్కొంటూ, యువతులు విద్యతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలనిసూచించారు. సాంకేతిక పరిజ్ఞానం, స్టార్టప్‌లు, స్వయం ఉపాధి రంగాలలో మహిళలు మరింతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.అలాగే గ్రామీణ ప్రాంత మహిళలకు



ప్రత్యేక ప్రోత్సాహం, ఆరోగ్య సేవల విస్తరణ, స్వయం సహాయక సంఘాల బలోపేతం వంటి అంశాలపై ప్రభుత్వాలు మరింత దృష్టి సారించాలని ఆమె అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు, వివిధ రంగాలకు చెందిన మహిళా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా కొనసాగింది.

# రేపు ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసిన మార్కాపురం జిల్లా ఎస్పీ

రాయల్ జర్నలిజం (మార్కాపురం)ఫిబ్రవరి 24 : రేపు దోర్నాల మండలంలోని సొరంగాల నుంచి సాగర్ జలాశయానికి నీటిని తరలించే ఫీడర్ కెనాల్ శంకుస్థాపన కార్యక్రమం మరియు మార్కాపురం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరు కానున్న నేపథ్యంలో మంగళవారం జిల్లా ఎస్పీ బందోబస్తు విధులలో పాల్గొనబోయే పోలీసు అధికారులతో బ్రీఫింగ్ సమావేశాన్ని నిర్వహించి బందోబస్తు విధులపై దిశానిర్దేశం చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కార్యక్రమం ప్రారంభం నుండి ముగిసే వరకు బందోబస్తు విధులు నిర్వర్తించే అధికారులు మరియు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వారికి కేటాయించిన స్థలాలకు నిర్దేశించిన సమయానికి విధులకు హాజరు కావాలని సూచించారు. హెలిప్యాడ్, సభ వేదిక, వీఐపీ రూట్ బందోబస్తు, గ్యాలరీలు, ముఖ్యంగా పార్కింగ్ ప్రదేశాలలో భద్రతాపరమైన అంశాలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అవసరమైన చోట్ల బారికేడ్లను ఏర్పాటు చేయాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, ఎక్కడా అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సిబ్బంది తమకు కేటాయించిన పాయింట్ల వద్ద అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. బయట నుండి వచ్చే వాహనాలు కేటాయించిన స్థలాలలోనే పార్కింగ్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. సభ ప్రాంగణంలోకి ప్రవేశించే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఎవరైనా తమ విధులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యమంత్రి గారి పర్యటనకు వచ్చే ప్రజలు తమకు కేటాయించిన ప్రదేశాల్లోనే వాహనాలను నిలపాలని, అలాగే వెళ్లేటప్పుడు కూడా క్రమపద్ధతిలో వెళ్లాలని సూచించారు. అదేవిధంగా పోలీసు శాఖ విధించిన నిబంధనలు మరియు సూచనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు.సభా ప్రాంగణంకు వచ్చే ప్రజలు మరియు అధికారులు తమ వాహనాలను క్రింది





ప్రదేశాలలో పార్క్ చేయవలెను 1)సాధారణ ప్రజల వాహనాలు -- ఎల్ .వి ప్రసాద్ హాస్పిటల్ ఉత్తర వైపు2). ఎల్వీ ప్రసాద్ హాస్పిటల్ ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశాలలో3)గవర్నమెంట్ అధికారిక వాహనాలు -- శ్రీ సాయి బాలాజీ స్కూల్ఉత్తర వైపు4)ప్రజలు -- కాశీనాయన టెంపుల్ సమీపంలో5) ఇందిరమ్మ కాలనీ, తర్లపాడు రోడ్‌లో6)వీఐపీ వాహనాలు -- శ్రీ సాయి బాలాజీ స్కూలదక్షిణ వైపు పార్కింగ్ ప్రదేశంలో సూచించిన ప్రదేశాల్లోనే వాహనాలను పార్క్ చేయవలెను.ముఖ్యమంత్రి మార్కాపురం జిల్లా పర్యటనకు పోలీస్ యంత్రాంగం పకడ్బందీగా భద్రత ఏర్పాట్లు చేపట్టిందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ బందోబస్తు నిమిత్తం 2 ఏఎస్పీలు, 9 మంది డిఎస్పీలు, 37 సీఐలు, 90 మంది ఎస్ఐలతో పాటు 1162 మంది హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు, స్పెషల్ పార్టీ సిబ్బంది ఏఆర్ సిబ్బంది, ఎ పి ఎస్ పి సిబ్బందిని కేటాయించామని జిల్లా ఎస్పీ తెలిపారు.లిముఖ్యమంత్రి కాన్వాయ్ ట్రయిల్ రన్ నిర్వహించిన మార్కాపురం జిల్లా ఎస్పీ జిల్లా ఎస్పీ భద్రతా ఏర్పాట్లను పరిశీలించి హెలిప్యాడ్ నుండి సభా వేదిక జరిగే ప్రాంతం వరకు నిర్వహించిన సి.యం కాన్వాయ్ ట్రయిల్ రన్‌ను పర్యవేక్షించి అధికారులకు మరియు సిబ్బందికి పలు సూచనలు తెలియ చేశారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ వచ్చేటప్పుడు బందోబస్త్ సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని, కాన్వాయ్ వెళ్లే మార్గంలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా స్పెషల్ పార్టీ, పోలీసు బృందాలు, పోలీసు జాగిలాలు, బాంబ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని, కాన్వాయ్ ప్రారంభం నుంచి ముఖ్యమంత్రి కార్యక్రమం పూర్తయ్యేంత వరకూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా బాధ్యతాయుతంగా బందోబస్త్ విధులు నిర్వహిస్తూ సీఎం పర్యటనను విజయవంతంగా పూర్తి చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.జిల్లా ఎస్పీ వెంట ఎస్ఎస్ జి అడిషనల్ ఎస్పీ ఎస్.వి.రమణ,నెల్లూరు అడిషనల్ ఎస్పీ శ్రీమతి సిహెచ్ సౌజన్య, పల్నాడు అడిషనల్ ఎస్పీ వి. సత్తిరాజు, డీఎస్పీలు, సిఐలు మరియు ఎస్ఐలు ఉన్నారు.

# పాఠశాలకు ఫ్యాన్లు బహుకరణ



రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 24:
స్థానిక మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలలో చదువుతున్న నలుగురు విద్యార్థుల పేరెంట్స్ మంగళవారం పాఠశాలకు ఫ్యానులు బహుకరించారు. 9వ తరగతి విద్యార్థి కె. రామ్ చరణ్ తండ్రి పిచ్చయ్య, 6వ తరగతి విద్యార్థులు కె హరివర్ధన్ తండ్రి నాగరాజు, పి. శశివర్ధన్ తండ్రి వాలియ, వి. దిలీప్ కుమార్ తండ్రి రాము ఈ ఫ్యాన్లకు ఆర్థిక సహకారం అందజేశారు. దాతలను, విద్యార్థులను ప్రిన్సిపాల్ మహమ్మద్ నహీదా, పేరెంట్స్ కమిటీ చైర్మన్ కె. బోయజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

# "మా విద్యార్థుల భవిష్యత్తు కాపాడండి!" - ఏబీవీపీ డిమాండ్




రాయల్ జర్నలిజం (మార్కాపురం)ఫిబ్రవరి 24 :మార్కాపురం ప్రాంతంలో ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ, పీజీ కళాశాలలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఏబీవీపీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. నగర్ కార్యదర్శి పవన్ మాట్లాడుతూ - పశ్చిమ ప్రకాశం వెనుకబడిన ప్రాంతమైన మార్కాపురాన్ని జిల్లా చేసినందుకు ధన్యవాదాలు తెలిపినా, విద్యా సదుపాయాల లోపం వల్ల పేద విద్యార్థులు ప్రైవేట్ కాలేజీలకు వెళ్లాల్సి వస్తోందని ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ కళాశాల కోసం కోరుతున్నప్పటికీ ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఎయిడెడ్ కళాశాలను మూత పడ్డాయి! మార్కాపురానికి మంజూరైన మెడికల్ కాలేజీ పనులను వెంటనే పునఃప్రారంభించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఉద్యమానికి దిగుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ గురునాథ్, విభాగ్ ఎస్ ఎఫ్ డి కన్వీనర్ నారాయణ, మార్కాపురం భాగ్ కన్వీనర్ రామకోటి రెడ్డి, ఏబీవీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నివాళులు అర్పించిన: ముత్తుముల క్రిష్ణ కిశోర్



రాయల్ జర్నలిజం ( అర్ధవీడు) ఫిబ్రవరి 24:
మార్కాపురం జిల్లా అర్ధవీడు మండలం మొహిద్దిన్పురం గ్రామానికి చెందిన సయ్యద్ మస్తాన్ వలి (60) గారు ఎ. ఓ అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణించిన విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మస్తాన్ వలి సమాజంలో , ఉద్యోగం లో తోటి సహా ఉద్యోగుల పట్ల మంచితనంతో, సేవా భావంతో అందరి ఆదరణ పొందిన వ్యక్తి అని పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ధైర్యం గా ఉండాలి అని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు మరియు టిడిపి కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు

# అంగన్వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 24: అంగన్వాడి కార్యకర్తలు,ఆయాలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బాపట్ల సిడిపిఓ ప్రాజెక్టు కార్యాలయం వద్ద జిల్లా సిఐటియు, జిల్లా అంగన్వాడి కార్యకర్తల, ఆయాల అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. బాపట్ల జిల్లా అంగన్వాడి కార్యకర్తల, ఆయాలకు ప్రభుత్వం గత ఎన్నికల్లో జీతాలు పెంచుతామని హామీలు ఇచ్చారని జిల్లా అంగన్వాడి కార్యకర్తల, ఆయాల సంఘం ప్రధాన కార్యదర్శి పెరికల రేఖ తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు అంగన్వాడీ కార్యకర్తలకు, ఆయాలకు జీతాలు పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వంలో అంగన్వాడి కార్యకర్తలకు సేవలను రెట్టింపు చేశారని ఆమె గుర్తు చేశారు. సమాజ పరమైన మాతా, శిశు సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు తల్లి, బిడ్డల మరణాల సంఖ్యను తగ్గించటంలో అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు ప్రధాన భూమిక పోషిస్తున్నారు అన్నారు. ప్రభుత్వం తక్షణమే మంత్రివర్గ సమావేశంలో చర్చించి అంగన్వాడీ కార్యకర్తలకు 25 వేల రూపాయల జీతాలు మంజూరు



చేయాలని ఆమె డిమాండ్ చేశారు. లేనియెడల రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా నిరసన, ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. గౌరవ వేతనం వద్దు...... కనీస వేతనం ముద్దు, అంగన్వాడీ కేంద్రాలకు మే నెలలో సెలవు ప్రకటించాలి, అంగన్వాడీ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి అంటూ అంగన్వాడీ కార్యకర్తలు ప్లకార్డులు చేబుని నినాదాలు చేశారు. బాపట్ల జిల్లా సిఐటియు కార్యదర్శి మజుందార్, బాపట్ల జిల్లా అంగనవాడి కార్యకర్తల సంఘం గౌరవాధ్యక్షులు శరత్, బాపట్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు లీటర్లు శైలశ్రీ, హేమామాలిని, సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## మాదకద్రవ్యాలపై యుద్ధం ప్రకటించాలి !

మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. అడపాదడపా గంజాయిని, ఇతర మత్తు పదార్థాలను పట్టుకుంటున్నా..అదేమంత పెద్ద మొత్తంలో కాదని తెలుస్తోంది. చాపకింద నీరులా ఈ వ్యాపారం మూడుపువ్వులు ఆరుకాయలుగా విస్తరిస్తోంది. రోజూ ఎక్కడోచోట దాడుల్లో మత్తు పదార్థాలను పట్టుకుంటూనే ఉన్నారు. అయినా రవాణా ఆగడం లేదు. దొరికిన వారిని ఎన్‌కౌంటర్ చేస్తే తప్ప రవాణా ఆగదేమో అన్న ఆందోళన కలుగుతోంది. నిరుద్యోగులు దీనిని ఓ ఉపాధిగా ఎంచుకోవడం వల్లనే రవాణా సులభంగా మారింది. దీనికితోడు దీంతో డబ్బులు కూడా బాగా రావడంతో యువత దీనిని ఉపాధిగా ఎంచుకుని ఈ ఉచ్చులో దిగుతున్నారు. దీనికి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు కూడా ఓ కారణంగా చూడాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా పెద్ద ఎత్తున ఆపరేషన్ చేపట్టాల్సి ఉంది. యువత పెడమార్గం పట్టకుండా వారికి ఉపాధి చూపాలి. స్కూలుస్థాయిలోనే పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి. కాలేజీల్లో నిఘా పెంచాలి. తెలుగు రాష్ట్రాల్లో ఈగిల్ టీమ్‌లు పనిచేస్తున్నా పరిస్థితికి అడ్డుకట్ట పడడం లేదు. ముఖ్యంగా యువత మత్తుకు అలవాటు పడి దుర్మార్గాలకు దిగుతున్నారు. మత్తు మనిషిలోని విచక్షణను హరించి వేస్తోంది. ఎలాంటి దారుణాలకు దారి తీస్తుందో చెప్పటానికి అన్నమయ్య జిల్లా మదనపల్లెలో ఇటీవల జరిగిన బాలిక హత్యాచార దుర్మార్గం ఓ హెచ్చరిక కావాలి. ఇదొక్కటే కాదు ఇలాంటి ఘటనలు చాలానే జరుగుతున్నాయి. మత్తులో ఓ మైనార్ బాలికను కొందరు సామూహిక అత్యాచచరం చేసారు. అభంశుభం తెలియని పసిపాపను చిదిమేసిన ఘటనలో కులవర్ధన్ అనే దుర్మార్గుడు ఆత్మహత్ చేసుకున్నా సంతోషించడానికి లేదు. నెల్లూరు నగరంలో పట్టపగలే అందరూ చూస్తుండగానే– పెంచలయ్య అనే ప్రజాకళాకారుడిని గంజాయి మూక పొట్టన పెట్టుకొంది. నిజామాబాద్ జిల్లాలో ఎక్సైజ్ శాఖ కానిస్టేబుల్ సౌమ్యను ఈ ఏడాది జనవరిలో మత్తు మాఫియా కారుతో గుద్ది, ప్రాణాలు బలిగొంది. గంజాయికి అలవాటు పడ్డ ముఠాలు హత్యలకు, అత్యాచారాలకు పాల్పడుతున్న దారుణ ఉదంతాలు తరచూ చూస్తూనే ఉన్నాం. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి అంటకాగుతూ ఈ ముఠాలు తమ దౌర్జన్యాలను చెలాయిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను తీవ్రంగా పరిగణనలోకి తీసుకోవాలి. పైపై చర్యలతో ఈ గంజాయి సామ్రాజ్యం నశించిపోదని గ్రహించాలి. అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ఒక ఖచ్చితమైన కార్యాచరణ రూపొందించాలి. గంజాయి, ఇతర మాదకద్రవ్యాలతో సంబంధం ఉన్న ముఠాలను పార్టీల నుంచి వెలివేయాలి. రాజకీయ దన్నుతో విర్రవీగుతున్న గంజాయి సామ్రాజ్యాన్ని సామాజికంగా, రాజకీయంగా అన్ని విధాలా ఒంటరిపాటు చేసినప్పుడే ? దాని నియంత్రణ, నిర్మూలన సాధ్యమవుతుంది. ఈ ఘటన యువతలో మార్పు తీసుకుని వస్తుందని అనుకోవడం భ్రమే అవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో మాదక ద్రవ్యాల విచ్చలవిడి వినియోగం ఆందోళన కలిగించేలా ఉంది. దాని నియంత్రణకు,నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నా లాభం లేకుండా పోతోంది. ఉభయ తెలుగు రాస్ట్రాల్లో వరుస ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. వరుసపెట్టి ఈ తరహా దారుణాలు జరుగు తున్నందుకు కఠిన చర్యలు తీసుకోకపోవటం క్షంతవ్యం కాదు. వరుసగా జరుగుతున్న చాలా నేరాల వెనుక మత్తు, మాదకద్రవ్యాలు విపరీతంగా పనిచేస్తున్నాయని ప్రభుత్వాలు గుర్తించాలి. నిందితుల ప్రాణాలు తీసేస్తోనో, జైల్లో వేస్తోనే, లేదా వారే తీసుకుంటేనో ఈ సమస్యకు పరిష్కారం దక్కదు. విస్తరిస్తున్న మాదక ద్రవ్యాల రవాణాను సవాల్‌గా తీసుకోవాలి. కూకటివేళ్లతో సహా పెకలించాలి. దానికి నిరంతరమైన, నిర్దిష్టమైన కార్యాచరణతో ప్రభుత్వాలు నిచేయాలి. అవసరమైతే ఉభయ తెలుగు రాష్ట్రాలు కలిసి పనిచేయాలి. ఇటీవల కాలంలో రాష్ట్రంలోనూ, దేశంలోనూ గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం విపరీతంగా పెరిగిందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. పన్నెండేళ్ల వయసు పిల్లలు మొదలుకొని యువకుల వరకూ ఎక్కువగా వినియోగిస్తున్నట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అందమైన భవిష్యత్తును నిర్మించుకోవాల్సిన విద్యార్థులు మత్తుకు బానిసలై జీవితాలను వ్యర్థం చేసుకుంటున్న ఉదంతాలు కోకొల్లలుగా ఉన్నాయి. మత్తు బానిసలను ఆ ఊబి నుంచి బయటకు తెచ్చే వైద్యానికే దేశంలో ఏటా రూ.15 వేల కోట్ల ఖర్చవుతుందని ఒక అంచనా. చికిత్సకు వెళ్లకుండానే కొందరు మత్తులనే కుప్పకూలి పోతున్నవారు దేశంలో 2003 – 2013 మధ్య పోలీసు తనిఖీల్లో రూ.40 వేల కోట్ల విలువైన 26 లక్షల కేజీల మాదకద్రవ్యాలు పట్టుబడితే– తరువాతి పదేళ్ల కాలంలో అంటే 2014 – 2025 మధ్య కాలంలో రూ.1.65 లక్షల కోట్ల విలువైన కోటి కిలోల మాదకద్రవ్యాలు దొరికాయి. విచ్చలవిడిగా పెరుగుతున్న మత్తు ద్రవ్యాల వినియోగానికి ఈ గణాంకాలు ఒక ఉదాహరణ. దొరికిన మాదకద్రవ్యాలే ఇంత పెద్దఎత్తున ఉంటే దేశమంతా విస్తరించి వినియోగమైనది ఎంత ఉంటుందో ఊహించవొచ్చు! మాదకద్రవ్య వినియోగం తొలుత సరదాగా మొదలై, ఉత్తేజం ఇస్తున్నట్టుగా అనిపించి, తరువాత మనిషి సర్వ శారీరక వ్యవస్థలనూ నిర్వీర్యం చేస్తుంది. మత్తుకు బానిసయ్యేలా మార్చేసి, విచక్షణను, వివేచనను చంపేస్తుంది. సామాజిక కట్టుబాట్లను, నాగరిక విలువలను కాలదన్ని, మనిషిని మృగంలా మార్చేస్తుంది. ఫలితంగా తీవ్రమైన నేరాలూ, దారుణాలు చోటు చేసుకుంటున్నాయి. మాదకద్రవ్యాల కారణంగా ఎన్నో కుటుంబాలు అస్తవ్యస్త మవుతున్నాయి. ముఖ్యంగా నైజీరియాన్స్ వీసా గడవువ ముగిసినా ఇక్డే తిష్టవేసి మత్తు వ్యాపారం చేస్తున్నారు. వీరిని ముందుగా గుర్తించాలి. మత్తు పదార్థాల రవాణను అరికట్టేందుకు ఆపరేషన్ చేపట్టాల్సిందే. ఇందుకోసం పెద్ద ఎత్తున బలగాలను వినియోగించాలి. యువతను కాపాడుకోవడానికి ఎంత కఠినమైన చర్యలకైనా వెనకాడరాదు.

# బాపట్ల ఎంపీపై వ్యాఖ్యలను ఖండించిన దళిత నాయకులు

రాయల్ జర్నలిజం (చీరాల), ఫిబ్రవరి 24:లబాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ ను బహిరంగ సభలో రాజకీయాలు నేర్చుకోవాలన్న గొల్లపూడి సుబ్బారావు వ్యాఖ్యలను దళిత నాయకులు ఖండించారు. చీరాల జనసమితి కార్యాలయంలో మంగళవారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి గూడూరు శివరామ ప్రసాద్ మాట్లాడుతూ ఐపిఎస్ అధికారిగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి రాజకీయాలలో ప్రవేశించి ఎంపీగా గెలుపొంది బాపట్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ ను బహిరంగ సభలో రాజకీయాలు నేర్చుకోవాలని చెబుతున్న గొల్లపూడి సుబ్బారావు నీ స్తాయి ఏమిటో తెలుసుకోవాలని అన్నారు. జనసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రావినూతల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యంత వేగంగా బాపట్ల ఎంపీ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని అన్నారు. అగ్రకుల భావజాలం సుబ్బారావుకు ఉంటే తక్షణమే తొలగించుకోవాలని, పబ్లిక్ మీటింగ్ లో ఎలా మాట్లాడాలో తెలుసుకోవాలని హితవు పలికారు. బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ దళితుడు అనే వివక్షతో మాట్లాడారా లేదంటే అనుకోకుండా పదాలు దొర్లాయా అనేది తెలియరాలేదని, ఏదేమైనా ఎంపీని రాజకీయాలు నేర్చుకోవాలని బహిరంగ సభలో అనడం దళితులుగా తమ మనోభావాలు దెబ్బతిన్నాయని, తక్షణమే గొల్లపూడి సుబ్బారావు వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయాలలో హుందాగా ఉండాలని చేసిన తప్పుకు క్షమాపణ చెప్పాలని దేశంలోనే అత్యున్నత స్థాయిలో పోలీస్ అధికారిగా ఉద్యోగ



బాధ్యతలు నిర్వహించిన వ్యక్తిని నీవు రాజకీయాలు నేర్చుకోమనేది నీ స్తాయి ఏమిటో తెలుసుకొని మాట్లాడాలన్నారు. ఇప్పటికైన సుబ్బారావు తక్షణమే ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ కు యావత్ దళిత జాతికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు దుడ్డు జోసఫ్, రాంబాబు, యేసోబు, బిసి నాయకులు యర్రా నగేష్, పొందుగల శ్యామ్, ఐ. చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల వ్యవసాయ కళాశాలను విశ్వవిద్యాలయ స్థాయికి పెంచాలి




రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 24:

ఏడు దశాబ్దాల సుదీర్ఘ చరిత్ర గల బాపట్ల వ్యవసాయ కళాశాలకు విశ్వ విద్యాలయ హోదా ప్రకటించాలని 1965 – 1969 పూర్వ విద్యార్థి సంఘం అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. వ్యవసాయ కళాశాలలో మంగళవారం జరిగిన పూర్వ విద్యార్థి సమ్మేళనం ముగింపు సభలో పాల్గొన్న నాటి విద్యార్థులు కళాశాల ఘనతను కొనియాడుతూ కళాశాలకు విశ్వ విద్యాలయ స్థాయి అర్హతలు అన్నీ ఉన్నాయని, ప్రభుత్వం ఈ దిశగా సానుకూల నిర్ణయం తీసుకోవలసిందిగా వారు కోరారు. అసోసియేట్ డీన్ డా. పి. ప్రసూన రాణి, డా.కె.సుశీల, డా.వి.సీతారాంబాబు, డా. డి.రమేష్, డా. టి.శ్రీనివాస రావు తదితర ఉపాధ్యాయులను ఈ సందర్భంగా వారు ఘనంగా సత్కరించారు. కళాశాల అభివృద్ధికి తాము ఎప్పుడూ సంసిద్ధంగా ఉంటామని, తమ సేవలను వినియోగించుకోవలసిందిగా కోరారు. ఈ.ఎల్.పి. యూనిట్ల ద్వారా విద్యార్థులలో వ్యవస్థాపకత సామర్థ్యాన్ని పెంపొందించడంపట్ల వారు సంతృప్తిని వ్యక్తం చేసారు. ఈ యూనిట్ల ను సమర్థవంతంగా నిర్వహించేందుకు విద్యార్థులను ప్రోత్సహిస్తున్న అసోసియేట్ డీన్ డా. పి. ప్రసూన రాణిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డి.పాపిరెడ్డి, వెంకట్రామయ్య, రామ మోహన రావు, పెద్ది రెడ్డి, నాగిరెడ్డి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.




# జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 24

ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర పరీక్షలు మంగళవారం నుండి ప్రారంభమైన నేపథ్యంలో, జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా పరీక్షలు సజావుగా, ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని విధాలుగా చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా జిల్లా పోలీస్ అధికారులు పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో ఉన్న జిరాక్స్ షాపులు, ఇంటర్నెట్ సెంటర్లు, ఇతర కమ్యూనికేషన్ కేంద్రాలు పరీక్షలు పూర్తయ్యేంతవరకు తెరవకుండా



కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. డీఎస్పీలు, సిఐలు, ఎస్సైలు స్వయంగా పరీక్షా కేంద్రాలను సందర్శించి, ఆవరణలను తనిఖీ చేసి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. విద్యార్థులు ఎటువంటి ఆందోళన లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అనుకూల పరిస్థితులు కల్పించడంపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. జిల్లా వ్యాప్తంగా పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని విభాగాలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. పరీక్షలు మొత్తం ముగిసే వరకు ఇదే పటిష్టమైన బందోబస్తు కొనసాగుతుందని వెల్లడించారు.

# ఇంటి నివాస స్థలం కోసం 12 మంది ఆన్లైన్లో దరఖాస్తు



రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 24 ఇండ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల దరఖాస్తులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పరిశీలించారు. చినగంజాం మండలం,గొనసపూడి గ్రామంలో ఇండ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల స్థితిగతులను మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ప్రత్యక్షంగా పరిశీలించారు. గొనసపూడి గ్రామంలో ఇండ్ల స్థలాల కోసం 12 మంది ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నారని ఆయన తెలిపారు. దరఖాస్తు దారులలో మెడబలిమి దానమ్మ, భర్త బోసు బాబు వారి స్థితిగతుల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తు ఏ విధంగా చేసుకున్నారు, ఎవరికి చేసుకున్నారు, ఎక్కడ చేశారు అని ఆన్లైన్ దరఖాస్తు ఆధారంగా వారి వివరాలను ఆయన అడిగారు. దానమ్మ తనకు భర్త లేదని, ఉండడానికి నివాసం లేదని, తన మామ ఇంట్లో తలదాచుకుంటున్నానని, ఆమెకు ఎటువంటి ఆస్తిపాస్తులు లేవని, అందుకు ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకున్నానని ఆమె కలెక్టర్ కు తెలిపారు. ఇండ్ల స్థలాల కోసం గోనసపూడి గ్రామంలో దరఖాస్తు చేసుకున్న 12 మందికి ఒక్కొక్కరికి 3 సెంట్లు చొప్పున ఎల్.పి.ఎం. సంఖ్య. 1179 లోని 36 సెంట్లు ఖాళీ ప్లాట్ లను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పరిశీలించారు. ఆ స్థలంలో ప్లాట్లు ఖాళీగా ఉండుటకు గల కారణాలను ఆయన ఆర్డిఓ ను అడిగి తెలుసుకున్నారు. చీరాల డివిజన్లో ఇళ్ల స్థలాల ధరఖాస్తుల విషయమై ఆయన ఆర్డిఓను ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో చీరాల,రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్ నాయుడు, చినగంజాం మండల రెవెన్యూ అధికారి కె.ప్రభాకర రావు, వీఆర్వో నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నిర్ణయించిన రేట్ల ప్రకారమే ప్రైవేట్ అంబులెన్స్ యజమానులు ప్రజల నుండి చార్జీలు వసూలు చేయాలి




రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 24: ప్రభుత్వం నిర్ణయించిన రేట్ల ప్రకారమే ప్రైవేట్ అంబులెన్స్ యజమానులు ప్రజల నుండి ఛార్జీలు వసూలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అంబులెన్స్ రవాణా చార్జీల పోస్టర్ పట్టికను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన ధరలకంటే అధికంగా వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా అధిక ఛార్జీలు వసూలు చేసినట్లయితే టోల్ ఫ్రీ నంబర్ 7702806804 కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అలాగే డిఎంహెచ్ఓ లేదా సంబంధిత అధికారులకు కూడా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ విజయమ్మ, డిసిహెచ్ డాక్టర్ పద్మవతి, డిఆర్డిఎ పీడీ సింగయ్య తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# విద్యార్థి దశలోనే రాజకీయ చైతన్యం అవసరం



రాయల్ జర్నలిజం (చీరాల), ఫిబ్రవరి 24: విద్యార్థి దశలోనే రాజకీయ చైతన్యం అవసరమని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య విద్యార్థులకు సూచించారు. చీరాలలోని ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూలు విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాలను అమరావతిలో మంగళవారం వీక్షించారు. ఈ సందర్భంగా చీరాల ఎమ్మెల్యే ఎం ఎం. కొండయ్యను టీచర్స్ హైమావతి, జై చంద్ర, విద్యార్థులు కలుసుకుని ముచ్చటించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చీరాల నుంచి విద్యార్థులు అసెంబ్లీని సందర్శించడం ఆనందంగా ఉందని అన్నారు. విద్యార్థి దశ నుంచే రాజకీయ చైతన్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడం అత్యంత అవసరమని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో చట్టసభలు ఎలా పనిచేస్తాయి, ప్రజల సమస్యలపై చర్చలు ఎలా జరుగుతాయి అనే అంశాలను ప్రత్యక్షంగా వీక్షించడం ద్వారా విద్యార్థుల్లో బాధ్యతాభావం, ప్రజాసేవా స్ఫూర్తి మరింత బలపడుతుందని స్పష్టంగా తెలియజేశారు. యువతే దేశ భవిష్యత్తు అని, ఉన్నత లక్ష్యాలతో క్రమశిక్షణతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## జగన్ బిగ్ మిస్టేక్ - గోల్డెన్ ఛాన్స్ మిస్..!!



అమరావతి :ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. లడ్డూ వ్యవహారం ఇప్పుడు పతాక స్థాయికి చేరింది. రాజకీయ వివాదంగా మారింది. కూటమి – వైసీపీ మధ్య లడ్డూ వివాదం పైన కొద్ది రోజులుగా డైలాగ్ వార్ కొనసాగుతోంది. మండలిలోనూ వైసీపీ సభ్యులు ఇందాపూర్ వ్యవహారం పైన చర్చకు పట్టుబడుతున్నారు. ఇదే సమయంలో అసెంబ్లీ వేదికగా లడ్డూ వివాదం పైన ప్రభుత్వం చర్చ ప్రారంభించింది. అయితే.. మాజీ సీఎం జగన్ తాజా నిర్ణయం పైన భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కొత్త లెక్కలకు కారణంగా మారుతోంది.లడ్డూ వివాదం ఊహించని మలుపులు తీసుకుంటోంది. జగన్ ప్రభుత్వంలో తిరమలలో లడ్డూ కల్తీ జరిగిందని సీఎం చంద్రబాబు సహా కూటమి నేతలు ఆరోపించారు. ఈ ఆరోపణల పై సుప్రీంకోర్టు సూచనల మేరకు సిట్ విచారణ చేసింది. కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. అందులో అనేక అంశాలను ప్రస్తావన చేసింది. వైసీపీ.. జగన్ లక్ష్యంగా కూటమి నేతలు ఈ అంశంలో పలు రకాల ఆరోపణలు చేసారు. ఇదే సమయంలో ఇందాపూర్ – హెరిటేజ్ అంశం పైన మండలిలో వైసీపీ సభ్యులు చర్చ కోసం డిమాండ్ చేస్తున్నారు. కాగా.. అసెంబ్లీలో ఈ రోజు.. మండలిలో 26న చర్చ చేసేందుకు తాజాగా నిర్ణయం తీసుకున్నారు. కూటమి నేతలు చేసిన ఆరోపణల పైన మీడియా సమావేశంలో జగన్ స్పష్టత ఇచ్చారు. తిరుమలకు లడ్డూ సరఫరా, బోలే బాబా డైరీ నుంచి వచ్చిన నెయ్యి.. ఇందాపూర్ వ్యవహారంతో పాటుగా వైఎస్సార్ హయాంలో తిరుమల కొండల పైన ఇచ్చిన జీవోలను బయట పెట్టారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో తన ప్రభుత్వం పైన చేసిన ఆరోపణలను తిప్పి కొట్టారు. జగన్ ఇచ్చిన వివరణతో వైసీపీ నేతల్లో జోష్ పెరిగింది.అయితే, ఇప్పుడు అసెంబ్లీలో చర్చ జరుగుతున్న సమయంలో జగన్ హాజరు కాకపోవటం పైన సొంత పార్టీలోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. సభా వేదికగా అధికారిక రికార్డుల్లో ప్రభుత్వం లడ్డూ వివాదం పైన చర్చ.. వివరణ ఇస్తోంది. జగన్ ఈ సమయంలో హాజరై తన వాదన వినిపించాల్సిన అవసరం ఉందని పార్టీలో కొందరు నేతలు భావిస్తున్నారు. జగన్ ఈ సమయం లోనూ హాజరు కాకపోవటం వలన కూటమి నేతల వాదన మాత్రమే ప్రజల్లోకి వెళ్లే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. జగన్ చెప్పాలనుకున్నది ఇప్పటికే చెప్పారని.. సభకు వచ్చినా మాట్లాడే అవకాశం ఉండదనేది మరో వాదన. అయితే, జగన్ సభకు వచ్చి మాట్లాడే అవకాశం లేకుంటే ఆ తరువాత మరోసారి మీడియా ముందు వివరించే అవకాశం ఉంటుందని కొందరు సీనియర్లు అభిప్రాయపడుతున్నారు. ఇప్పుడు ఇలాంటి కీలక చర్చ సమయంలో జగన్ తన సొంత నియోజకవర్గం పులివెందుల పర్యటనకు వెళ్లటం ద్వారా.. కొత్త విమర్శలకు అవకాశం ఇవ్వటమేననే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. మండలిలో వైసీపీ నేతలు ఇందాపూర్ – హెరిటేజ్ అంశం పైన మాట్లాడుతారని చెబుతున్నారు. అయితే, జగన్ ఈ కీలక చర్చ సమయంలో సభకు రాకపోవటం ఇప్పుడు ఆసక్తి కర చర్చగా మారుతోంది.

## బాపూ గారు జీవించివుంటే.. రేవంత్ కు తేల్చి చెప్పిన గాంధీ మునిమనవడు

హైదరాబాద్: మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్ వ్యవహారం చిలికి చిలికి గాలీవానగా మారుతోంది. హైదరాబాద్ కే ఇది పరిమితం కావట్లేదు. దేశవ్యాప్తంగా ఇది వివాదాస్పదమౌతోంది. జాతీయ స్థాయిలో దుమారం రేపుతోంది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దీనికి వివరణ ఇచ్చుకోవాల్సిన పరిస్థితి తలెత్తింది. ఈ ప్రాజెక్టులో భాగంగా పేదల నివాసాలను తొలగించడానికి పూనుకోవడం వివాదాస్పదమౌతోంది. ఇప్పటికే పరిసర ప్రాంతవాసులు, ఇళ్లను కోల్పోతున్న బాధితులు ప్రభుత్వాన్ని విమర్శిస్తోన్నారు.ఇప్పుడు తాజాగా జాతిపిత మహాత్మా గాంధీ మునిమనవడు తుషార్ గాంధీ కూడా ఈ ఉదంతంపై స్పందించారు. మూసీ సుందరీకరణ పేరుతో బాపూఘాట్ వద్ద గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చర్యలను ఆయన తప్పుపట్టారు. దీన్ని ఖండించారు. పేదల ఇళ్లను కూల్చి గాంధీ విగ్రహం కోసం స్థలం సేకరించడం ఎంతమాత్ర ం సమర్థనీయం కాదని వ్యాఖ్యానించారు. ఈ చర్య గాంధేయ విధానం కాదని తేల్చి చెప్పారు. అన్ గాంధీయన్ మూవ్ గా అభివర్ణించారు.ఈ మేరకు తన అధికారిక ఎక్స్ అకౌంట్‌లో దీనికి సంబంధించిన సమాచారాన్ని పోస్ట్ చేశారు తుషార్ గాంధీ. దీన్ని రేవంత్ రెడ్డి వ్యక్తిగత ఎక్స్ అకౌంట్, తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయానికి ట్యాగ్ చేశారు. మూసీ పరివాహక ప్రాంతంలో పేదల ఇళ్లను కూల్చి మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసే ప్రక్రియను చేపట్ట కూడదని సూచించారు. ఒకవేళ బాపూ బతికి ఉంటే కూడా ఇదే చెప్పేవారని అన్నారు. తన పేరుతో ఇలాంటి పనులు చేయవద్దని స్పష్టం చేసేవారని తుషార్ గాంధీ పేర్కొన్నారు.మూసీ నది తీరాన్ని గేట్ వే ఆఫ్ హైదరాబాద్ గా అభివృద్ధి చేయాలని రేవంత్ రెడ్డి నిర్ణయించిన విషయం తెలిసిందే. అలాగే– బాపూ ఘాట్ గాంధీ సరోవర్ పేరుతో ప్రపంచంలోనే ఎత్తైన మహాత్ముడి విగ్రహం, టవర్‌ను నిర్మించాలని ప్రతిపాదించారు. ఈ రెండు భారీ ప్రాజెక్టుల్లో భాగంగా.. ఔటర్ రింగ్ రోడ్ (ా==)కు ఒక వైపున ఎకో థీమ్ పార్క్ బ్రహ్మకుమారీస్ గ్లోబల్ పీస్ సెంటర్ సమీపంలోని బాపూఘాట్ వైపున ఈ భారీ టవర్ నిర్మించి, రెండు ప్రాంతాలను ఎలివేటెడ్ గేట్‌వే నిర్మాణంతో అనుసంధానించాలనేది ప్లాన్.అలాగే– హిమాయత్ సాగర్ అప్రోచ్ రోడ్డును అత్తాపూర్‌కు కలుపుతూ ఒక కొత్త ఫ్లైఓవర్‌ను నిర్మిస్తారు. దీనివల్ల– గాంధీ సరోవర్ చుట్టూ ఓ ప్రత్యేక ఎలివేటెడ్ కారిడార్‌ను సృష్టించినట్టువుతుంది. ఈ కారిడార్ ను శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుసంధానించాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. ఫలితంగా– నేరుగా ఎయిర్ పోర్ట్ కు రాకపోకలు సాగించడానికి వీలవుతుంది. మంచినీటి సరఫరా– వరద నియంత్రణకు అనుగుణంగా మూసీ ప్రాజెక్ట్ ను డెవలప్ చేస్తుంది ప్రభుత్వం.

## గోవా వెళ్ళే పర్యాటకులకు శుభవార్త.. త్వరలోనే యశ్వంతాపూర్ నుండి మరో వందేభారత్

బెంగళూరు నుంచి గోవాకు ప్రయాణం చేయాలనుకునే పర్యాటకులకు శుభవార్త. బెంగళూరు గోవా మార్గంలో మరో కొత్త వందే భారత్ ఎక్స్ప్రెస్ రైలును ప్రవేశపెట్టడానికి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ఈ రైలు ప్రారంభమైతే రెండు పర్యాటక నగరాల మధ్య వేగవంతమైన ప్రయాణ సౌకర్యం లభించనుంది.యశ్వంతాపూర్ నుండి మడగావ్ వరకు వందే భారత్ రైలుబెంగళూరులోని యశ్వంతపూర్ నుంచి నడిచే ఈ రైలు గోవాలోని మడగావ్ తో కలుపుతుంది. ఈ సెమీ హై స్పీడ్ రైలు సుమారు 13 గంటలలో పూర్తి చేస్తుందని అంచనా. ఈ సెమీ హై స్పీడ్ రైలు వల్ల రెండు నగరాలలో ప్రయాణ సమయం బాగా తగ్గుతుంది. ఈ రైలు మార్గమధ్యంలో హాసన్, సకలేశపుర, సుబ్రహ్మణ్య రోడ్, పడిల్ వంటి స్టేషన్లలో ఆగే అవకాశముంది.అయితే ప్రస్తుతం ఉన్న ట్రాక్ పరిస్థితులతో, వెస్ట్రన్ ఘాట్స్ గిరిజన ప్రాంతం కావటం కారణంగా ఈ రైలు సుమారు 13 గంటల పాటు ప్రయాణం చేయవచ్చని అంచనా. వందే భారత్ రైలు గరిష్ట వేగంతో నడిచే సామర్థ్యం ఉన్నప్పటికీ, వెస్టర్న్ ఘాట్స్ వద్ద వేగ పరిమితి ఉండడం వల్ల ఎక్కువ సమయం పట్టే అవకాశం కనిపిస్తుంది.

రైల్వే బోర్డు ఆమోదం తెలిపితే అధికారికంగా ప్రకటన

ఈ రైలును వారానికి ఆరు రోజులు నడపాలని ప్రతిపాదన ఉంది. అయితే తుది నిర్ణయం మాత్రం రైల్వే బోర్డు ఆమోదంపైన ఆధారపడి ఉంది. రైల్వే బోర్డు ఆమోదం తెలిపితే అధికారికంగా ప్రకటన వెలువడే అవకాశం ఉంది. బెంగళూరు గోవా మధ్య ప్రయాణం చేసే పర్యాటకులకు, ఉద్యోగులు, వ్యాపార వర్గాలకు ఈ రైలు ప్రారంభమైతే రైలు ప్రయాణం



మరింత సౌకర్యవంతంగా ఉంటుంది.ఉదయం ఐదు గంటల 30 నిమిషాలకి మడగావ్ నుండి బయలుదేరి సాయంత్రం ఆరు గంటల 40 నిమిషాలకు యశ్వంతపూర్ కు చేరుకుంటుంది. వందేభారత్ సెమీ హై స్పీడ్ రైలు అధునాతన సీటింగ్ సౌకర్యంతో, ఎగ్జిక్యూటివ్ మరియు చైర్ కార్ కోచ్లతో, ఆన్ బోర్డు కేటరింగ్ సురక్షితమైన సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తుంది. అయితే త్వరలోనే దీనిపైన రైల్వే బోర్డు నుండి తుది నిర్ణయం రాబోతుందని తెలుస్తోంది. ఇది ఈ మార్గమధ్యంలో ప్రయాణం చేసే ప్రయాణికులకు శుభవార్త అని చెప్పాలి.

## ప్రభుత్వ ఉద్యోగులకు రెండు కొత్త పథకాలు.. తెలంగాణ కేబినెట్ ఆమోదం



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులు, పెన్షన్‌దారులకు తీపి కబురు అందించింది. వారి కోసం రెండు కొత్త పథకాలు ప్రకటించింది. రూ.1.2 కోట్ల బీమాతో పాటు క్యాష్ లెస్ ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్‌ను ప్రకటించింది. ఈ మేరకు సోమవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో కేబినెట్ ఆమోదముద్ర వేసింది. ఉద్యోగుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా సీఎంవో నుంచి ప్రకటన విడుదలైంది.తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షన్‌దారుల కోసం సర్కార్ రెండు కొత్త పథకాలు ప్రకటించింది. ఉద్యోగులకు పూర్తి భద్రత, భరోసా కల్పించేందుకు రెండు కొత్త పథకాలకు ఆమోదం తెలిపింది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సెక్రటేరియట్‌లో సోమవారం జరిగిన కేబినెట్ భేటీలో ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం, భద్రతకు సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వం ప్రస్తుతం రాష్ట్రంలో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఒక్క రూపాయి ప్రీమియం కూడా చెల్లించకుండా ప్రమాద బీమా పథకం వర్తింపజేసేందుకు సిద్ధమైంది.ప్రభుత్వం తొలిసారిగా సింగరేణిలో, ట్రాన్స్ కోలో ఉద్యోగ వర్గాలకు ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న నేపథ్యంలో ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు అందరికీ ఈ పథకాన్ని విస్తరించింది. ఉద్యోగులు ఎవరైనా ప్రమాదంలో మరణిస్తే రూ.1.2 కోట్లు బీమా పరిహారం అందుతుంది. సహజ మరణానికి 60 ఏళ్ల వరకు ఉద్యోగులకు రూ.10 లక్షల టర్మ్ ఇన్సూరెన్స్ ప్రయోజనం అందించనుంది. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రభుత్వ కార్పొరేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థల పరిధిలో 5 లక్షల 19 వేల మంది రెగ్యులర్ ఉద్యోగులు, వీరితో పాటు 2 లక్షల 38 వేల మంది పెన్షనర్లు కలిపి మొత్తం 7.57 లక్షల మందికి ఈ ప్రమాద బీమా సౌకర్యం వర్తిస్తుంది.ఇక ఉద్యోగుల కోసం ప్రభుత్వం క్యాష్ లెస్ ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్‌ను కూడా ప్రకటించింది. దీర్ఘకాలికంగా ఉద్యోగులు ఎదురుచూస్తున్న ఆరోగ్య భద్రతకు క్యాష్ లెస్ ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్ (జుూా) అమలుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 3 లక్షల 56 వేల మంది ప్రభుత్వ రెగ్యులర్ ఉద్యోగులతో పాటు 2.88 లక్షల మంది పెన్షనర్లు, వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులు మొత్తం 17.07 లక్షల మందికి ఈ పథకం వర్తించనుంది. తాజా స్కీమ్‌తో ఇకపై ప్రభుత్వ ఉద్యోగులకు ఆసుపత్రుల్లో ఒక్క రూపాయి చెల్లించకుండానే వైద్య చికిత్సలు అందుతాయి.అన్ని ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు 652 ఎంపానెల్ ప్రైవేట్ హాస్పిటల్స్‌లో ఈ పథకం వర్తిస్తుంది. దీనిపై మొత్తం 1998 రకాల వైద్య చికిత్సలు అందిస్తారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగులకు ఉచిత నాణ్యమైన వైద్యం కోసం ప్రతి ఉద్యోగికి డిజిటల్ హెల్త్ కార్డులను జారీ చేస్తారు. ఈ పథకానికి ప్రభుత్వ ఉద్యోగులు తమ బేసిక్ పే నుంచి 1.5 శాతం వాటాగా చెల్లిస్తే.. అంతే సమాన మొత్తంలో ప్రభుత్వం మ్యాచింగ్ వాటా చెల్లిస్తుంది. ఏడాదికి ఉద్యోగులు రూ. 528 కోట్లు, అంతే మొత్తంలో ప్రభుత్వ వాటా కలిపి మొత్తంగా రూ.1056 కోట్లతో క్యాష్ లెస్ ఎంప్లాయి హెల్త్ స్కీమ్ అమలవుతుంది.

## కులం అనేది దేశంలో ఒక వాస్తవం.. నేనూ కులవివక్ష ఎదుర్కొన్నా..: డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్: ఇండియాలో కులం అనేది ఒక వాస్తవ అంశమని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తాను కూడా కుల వివక్షను ఎదుర్కొన్న బాధితుడనేని చెప్పారు. సమాజంలో కుల వివక్ష ఉంటుందనే విషయాన్ని అందరూ గుర్తు పెట్టుకోవాలన్నారు. అదే సమయంలో బలమైన సంకల్పంతో మన లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు.రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించినా ఇంకా కులజాడ్యం పోవటం లేదు. ఉన్నత చదువులు చదివినవారు.. నగరాల్లో నివసరించేవారు సైతం ఎదో ఒక రూపంలో కుల అంహకారాన్ని ప్రదర్శిస్తూనే ఉన్నారు. అగ్ర కులాల్లోనూ ఆదర్శభావాలు కలిగిన వారు కొందరుంటే... మరికొందరు మాత్రం కులపిచ్చితో రాక్షసులుగా మారుతున్నారు. తమ కంటే చిన్న కులాల వారిని హీనంగా చూడటం, సామాజిక బహిష్కరణ, అవమానాలకు పాల్పడుతున్నారు. ఇటీవల నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మేర జాతరలో కులం తక్కువ వారిని ఓ కుటుంబానికి ఆలయ ప్రవేశం కల్పించలేదనే ఆరోపణలు వచ్చాయి. ఆలయంలో చోటు చేసుకున్న ఘర్షణలో ఓ మూడు నెలల పసికందు మృతి చెందగా.. దానికి అగ్ర కులాల వ్యక్తులే కారణమని బీసీ సంఘాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కుల వివక్షపై తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్కమార్క కీలక కామెంట్స్ చేశారు.కులం అనేది భారతదేశంలో ఒక వాస్తవమని అన్నారు. గతంలోతాను కూడా కులవివక్ష ఎదుర్కొన్నట్లు వెల్లడించారు. ఈ సమాజంలో కులవివక్ష ఉంటుందన్న వాస్తవాన్ని మదిలో పెట్టుకోవాలని.. అంతే బలమైన సంకల్పంతో లక్ష్యసాధనకు ముందుకు పోవాలని డిప్యూటీ సీఎం భట్టి సూచించారు. ఇలా మనం బలమైన సంకల్పంతో వెళ్తుంటే కులవివక్ష ఎదురైనా అది లక్ష్యాలను ఏమాత్రం దెబ్బతీయలేదని వివరించారు. వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్ హరిత రిసార్టులో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులకు ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల శిబిరానికి హాజరైన ఆయన.. నేతలను ఉద్దేశించి ప్రసంగించారు.దేశంలో అంటరానితనం, బాల్య, వితంతు వివాహాలు వంటి అనేక రుగ్మతలపై కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా ప్రజలను చైతన్యం చేస్తూ స్పష్టమైన లక్ష్యంతో ముందుకువెళుతోందని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే దేశంలో కుల వివక్ష లకు, రుగ్మతలకు పరిష్కారం లభిస్తుందని తన అభిప్రా



యాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని కనుమరుగు చేయాలని కేంద్రంలోని బీజేపీ ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. దేశంలో అంటరానితనం, కుల వివక్ష ఎక్కడ ఎదురైనా అక్కడ రాహుల్ గాంధీ ప్రత్యక్షం అవుతారన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రోహిత్ వేముల అనే విద్యార్థి కుల వివక్షను భరించలేక సూసైడ్ చేసుకుంటే రాహుల్‌గాంధీ వచ్చి అక్కడి విద్యార్థులతో చర్చించి పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లిన విషయాన్ని గుర్తు చేశారు. అంటరానితనాన్ని ఒక సమస్యగా చూడాలే తప్ప అందులో ఎలాంటి రాజకీయ జోక్యం ఉండ కూడదని రాహుల్ గాంధీ విశ్వసిస్తారని చెప్పారు. ఆయన ఆలోచన మేరకు కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో రోహిత్ వేముల చట్టం తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వెల్లడించారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# Hyderabad Traffic Challans: All Time High Numbers Reported!



The Hyderabad city police are known for their extremely cautious approach when it comes to driver safety on roads. This is the reason why a large number of challenges are imposed on the common public during all times of the day.A major report says vehicle owners are facing a huge challan burden. The headline highlights that traffic police have collected 153.90 crore in fines. This big amount includes both old pending challans and new violations.In 2026, the total revenue collected so far is 7,207.48 crore. In 2025, the total was ?6,057.23 crore. This shows an increase of ?1,150.25 crore. The percentage growth mentioned is 84.04 percent. The report also says that fines from traffic violations alone brought ?4,988.07 crore. Out of this, ?3,943.69 crore came from one major category.When comparing 2025 and 2026, license related collections were ?4,155.00 crore in 2025 and ?3,943.69 crore in 2026, showing a drop of ?211.31 crore and minus 5.09 percent. Another category increased from ?845.46 crore to ?902.87 crore, a rise of ?57.41 crore or 6.79 percent. One section grew from ?56.18 crore to ?64.55 crore, an increase of ?8.37 crore or 14.90 percent.Collections from a different category rose from ?451.94 crore to ?487.77 crore, up by ?35.83 crore or 7.93 percent. Another increased from ?165.12 crore to ?191.79 crore, a growth of ?26.67 crore or 16.15 percent. One major section jumped from ?114.35 crore to ?191.51 crore, a sharp rise of ?77.16 crore or 67.48 percent.While this might be problematic for the common public to pay the number of fines, road safety is also crucial and hence, this move by the traffic police department can't be criticized.Tags: hyderabadtraffic trafficchallans fines2026 roadsafety telanganapolice telangananews

# 5 Killed In Milk Adulteration, CM Babu Furious!


Something extremely shocking and horrifying has happened in Andhra Pradesh, as multiple individuals have reportedly been killed in an alleged milk contamination incident.A heartbreaking tragedy has shaken Rajahmundry in Andhra Pradesh, where at least five people have died due to suspected adulterated milk.Residents of Chowdeeswar Nagar, Swaroop Nagar and Diwancheruvu near Lalacheruvu began falling sick after consuming milk supplied by a local vendor on February 15, the day of Maha Shivaratri.Families said the milk and curd tasted unusually bitter, but they did not realize the danger at first. Within hours, several people developed severe stomach pain, diarrhoea and abdominal bloating. Some victims were unable to pass urine, and doctors later identified acute renal failure in many of them.Among those who lost their lives are senior citizens Bassetti Kanakadurga aged 76, Tadi Krishna Veni aged 85, N Seshagiri Rao aged 72 and Radha Krishnamurthy aged 74. At least five more people remain in critical condition, including four children, which has raised even more concern.

# Did Supreme Court Give Trump More Power?




The United States, Supreme Court recently invalidated the decision of Donald Trump regarding the imposition of tariffs. But it appears that Trump is not too bad about this decision by the Supreme Court as he shared a very interesting opinion on social media.According to Donald Trump, the supreme court of the United States accidentally and unwittingly gave him, as President of the United States, far more powers and strength than he had prior to their ridiculous, dumb, and very internationally divisive ruling.“For one thing, I can use Licenses to do absolutely "terrible" things to foreign countries, especially those countries that have been RIPPING US OFF for many decades, but incomprehensibly, according to the ruling, can't charge them a License fee - BUT ALL LICENSES CHARGE FEES, why can't the United States do so? You do a license to get a fee! The opinion doesn't explain that, but I know the answer! The court has also approved all other Tariffs, of which there are many, and they can all be used in a much more powerful and obnoxious way, with legal certainty, than the Tariffs as initially used.” Trump states.Trump stated that the incompetent supreme court did a great job for the wrong people, and for that they should be ashamed of themselves. The next thing you know they will rule in favor of China and others, who are making an absolute fortune on Birthright Citizenship.By saying the 14th Amendment was NOT written to take care of the "babies of slaves," which it was as proven by the EXACT TIMING of its construction, filing, and ratification, which perfectly coincided with the END OF THE CIVIL WAR.How much better can you do than that? But this supreme court will find a way to come to the wrong conclusion, one that again will make China, and various other Nations, happy and rich. Let our supreme court keep making decisions that are so bad and deleterious to the future of the nation, Trump concluded.

# Too Much Love For Girlfriend? Netizens mock Hardik Pandya!



One of the most prominent players in the Indian cricket team, Hardik Pandya is currently struggling to regain form as he is not putting up sustainable performance in T20 World Cup.A section of social media users has expressed frustration over Indian all rounder Hardik Pandya reportedly travelling with his girlfriend during the ongoing T20 World Cup, while other players are seen moving strictly with the team setup.The debate picked up pace after photos and videos of Hardik surfaced online, with fans questioning whether personal travel arrangements during a major ICC tournament send the right message.Several users on X and Instagram argued that international tournaments demand complete focus and team unity, and felt that players should avoid unnecessary distractions.Some critics compared the situation with senior members of the squad, noting that most cricketers are travelling with the official team contingent and support staff. They claimed that representing India on a global stage comes with added responsibility and discipline.However, others defended Hardik, pointing out that families and partners are often allowed during long tours under team regulations. They argued that personal support systems can help players handle pressure better, especially in high intensity tournaments like the T20 World Cup.As discussions continue online, neither the Board of Control for Cricket in India nor Hardik Pandya has issued any statement addressing the criticism. For now, the focus remains on India’s performance on the field, even as off field conversations trend heavily across social media platforms.

# Anti Indian Wave In Australia: What’s Really Happening?



It is already known that several countries across the globe have been fighting against international immigration population and Australia is no different to the same. Now Australia has done something very interesting as a patriot has come up with a strong opinion against Indians.Thomas Sewell, a well-known Australian patriot, appeared in court in Melbourne on 23 February 2026 over charges linked to a 2024 counter-protest against immigration.During a media interview, he repeatedly criticised the press and repeated anti-immigration stand, claiming Australians don’t want thousands or millions of illegal Indian immigrants staying in the country, and warning against Australia becoming a third world country.Sewell’s comments reflect his long-standing white nationalist agenda, which has drawn widespread condemnation.The extremist group he once led formally disbanded in January 2026, ahead of proposed federal hate speech laws designed to ban organisations promoting racist ideology. The group said it was dissolving to avoid being outlawed, though critics see this as a tactic to avoid legal scrutiny.Sewell has faced numerous charges over violent and offensive behaviour linked to past protests, including harassment of police and involvement in attacks on protest camps, but remains an Australian citizen.Calls to deport him to New Zealand have gained public attention, though strict citizenship laws make removal unlikely.Australia has also seen large March for Australia anti-immigration rallies, attended by tens of thousands, some of which have featured hate speech. It has to be seen if this hate campaign against India would continue in Australia in the near future as well.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# Local Americans Hating Indians To Fullest?



The volume of the Indian population, travelling abroad for better employment opportunities has been going up consistently, and this is leading to several complicated situations as well. In this context, we have a series of shocking videos, which are now going viral.A chaotic scene at a recent movie premiere in Chicago has sparked sharp reactions from local residents, with many Americans taking to social media to express anger and frustration.Viral videos show people throwing milk and food inside the theatre, setting off fireworks in the parking lot, and leaving the property damaged and littered. Several local users have claimed that members of the Indian community were responsible for the disruption. Online comments from self identified Chicago residents say such behavior is unacceptable and disrespectful to public spaces.Some users wrote that immigrants should follow local laws and respect community standards. A few even questioned whether stricter action should be taken to prevent similar incidents in the future.The criticism has quickly turned into a wider debate about cultural responsibility and public conduct. While many Americans are condemning the destruction itself, others are warning against blaming an entire community for the actions of a few individuals. Comm unity voices have urged people to wait for official confirmation before spreading accusations. Authorities have not yet released detailed information about those involved or any arrests made. As investigations continue, the incident has fueled strong emotions and intensified online discussions about accountability and coexistence. Considering the fact that this is an infamous culture that was brought to America by local Telugu people, it needs to be seen if there would be any repercussions for the same in the near future.

# 1 Billion Details Get Leaked And Exposed

In an extremely shocking incident, a major AI data leak has resulted in 1 billion KYC records and related data getting exposed in the open market. This is a major lapse in security and here's a look into the story.A massive cybersecurity scare has come to light after two separate AI linked data leaks exposed highly sensitive user information, including KYC records and private media files. The revelations have raised serious concerns about how artificial intelligence platforms are handling user data.In the first case, an unsecured database linked to IDMerit, an AI driven identity verification company,Reportedly exposed nearly one billion records. The leaked data included personal KYC details such as names, addresses, identification numbers and other verification documents. Such information can be misused for identity theft, financial fraud and illegal account creation.In the second breach, researchers discovered that a popular AI powered media platform had left a storage server publicly accessible without password protection.This exposed private images and videos uploaded by users. Many of these files were meant to remain confidential but were freely accessible online due to weak security settings. Cybersecurity experts say both leaks were caused by misconfigured cloud storage systems rather than sophisticated hacking. However, the scale of exposure makes the impact extremely serious.These incidents highlight the urgent need for stronger data protection standards in AI companies. As AI platforms collect vast amounts of personal data, even small security lapses can lead to catastrophic privacy risks for millions of users worldwide.

# Rajahmundry Milk Fiasco: What's The Real Reason?



Something extremely drastic and unfortunate happened with the Rajahmundry adulterated milk incident where multiple individuals fell sick and five people had died already. Now the latest developments in this regard have started to rise serious concerns about public safety.A tragic incident in Rajahmundry has raised serious concerns about food safety after several people reportedly fell critically ill due to suspected adulterated milk. Residents from multiple localities experienced severe health complications soon after consuming the milk.Victims complained of intense stomach pain, vomiting, and difficulty passing urine. Doctors later identified symptoms of acute kidney failure in several patients. Unfortunately, a few individuals lost their lives while others are still undergoing treatment in hospitals.Authorities immediately launched an investigation and detained the milk supplier for questioning. Reports suggest that the milk was being distributed through an unlicensed dairy outlet.Officials sealed the premises and collected milk samples for laboratory analysis to determine the exact cause of contamination. The samples have been sent to certified labs for detailed testing. There are reports that certain leakages in the coolant unit at the storage facility might have also been the factor behind this.The incident has created panic among residents and sparked outrage over the lack of proper monitoring of food products. Government officials have assured strict action against those responsible and promised tighter checks on dairy suppliers to prevent such tragedies in the future.

# How Did $30B Get Wiped Off IBM In A Single Day?

It is an established fact that IBM is one of the leading tech companies across the globe and the kind of workforce, the employee is magnanimous. However, this leading IT company faced a significant challenge and shockingly, $30 billion, got wiped away from its valuation in a single day.In a dramatic market reaction, shares of IBM plunged 13 percent in a single trading session, wiping out nearly 30 billion dollars in market value. The sharp fall marked the company's worst single day decline since October 2000 and stunned investors who had viewed IBM as a stable legacy technology giant.The trigger was not an earnings miss or a failed product launch. Instead, the selloff followed a blog post published by Anthropic, the artificial intelligence firm behind Claude.In the post, Anthropic claimed that its AI system can read and analyze COBOL code, the decades old programming language that still powers a vast portion of banking, airline, and government infrastructure in the United States.COBOL remains deeply embedded in critical systems, including those handling the majority of ATM transactions. For years, IBM's dominance in this space was reinforced by the scarcity of engineers capable of understanding and




modernizing such legacy code. Many original developers have long since retired, making maintenance both costly and complex.Anthropic stated that its AI tool can map dependencies, document workflows, and identify risks across thousands of lines of COBOL, potentially accelerating modernization timelines from years to months. Investors appeared to interpret this as a direct challenge to IBM's long standing consulting advantage, triggering the historic market selloff.


# Massive Theft in AI: Billions Of Dollars At Stake?



The evolution of artificial intelligence has gone beyond all measure and it has reached a point where top companies are fighting over stolen data and it has become a hot topic as well. A fresh war of words has erupted in the artificial intelligence industry after Elon Musk publicly accused Anthropic of stealing training data at a massive scale and paying multi billion dollar settlements for it.Musk made the remarks while criticizing rival AI companies, claiming that Anthropic built its models using improperly sourced copyrighted material. He alleged that the company was forced to pay huge settlements over what he described as data theft.However, as of now, there is no publicly confirmed record of Anthropic paying any multi billion dollar settlement specifically admitting to large scale data theft. Anthropic, founded by former OpenAI employees, is known for developing the Claude AI models. Like several AI firms, it has faced lawsuits from authors and publishers who argue that their copyrighted works were used without permission to train large language models.These legal battles are part of a broader global debate about how AI systems are trained and whether scraping publicly available data violates intellectual property laws.The dispute reflects intensifying competition in the AI sector, where companies and leaders including Musk are increasingly clashing over ethics, transparency, and control of advanced AI systems. The legal and regulatory outcomes could reshape the future of the industry.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM







# రుద్రరూపం: అభిషేక్ శర్మపై విరుచుకుపడ్డ గంభీర్!



దక్షిణాఫ్రికాతో జరిగిన కీలక మ్యాచ్‌లో ఎదురైన ఘోర పరాజయం తర్వాత టీమిండియాలో ఒక్కసారిగా వాతావరణం వేడెక్కింది. ముఖ్యంగా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ పేలవ ఫామ్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో చెన్నై చేరుకున్న టీమిండియా బస్సులో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, అభిషేక్ శర్మతో సీరియస్‌గా చర్చిస్తున్న వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో ప్రకంపనలు సృష్టిస్తోంది.జింబాబ్వేతో జరగనున్న 'డూ ఆర్ డై'మ్యాచ్ కోసం టీమిండియా సోమవారం చెన్నై చేరుకుంది. ఎయిర్‌పోర్టు వెలుపల టీమ్ బస్సు ఎక్కిన తర్వాత, కోచ్ గౌతమ్ గంభీర్ డ్రైవర్ వెనుక సీటులో కూర్చున్న అభిషేక్ శర్మతో సుదీర్ఘంగా, చాలా కోపంగా మాట్లాడుతున్నట్లు వీడియోలో కనిపిస్తోంది. గంభీర్ తనదైన శైలిలో అభిషేక్ తప్పులను ఎత్తి చూపుతూ.. అతనికి గట్టిగా క్లాస్ తీసుకుంటున్నట్లు స్పష్టమవుతోంది. నెటిజన్లు దీనిని "చల్తీ బస్ మే కోచింగ్" (నడుస్తున్న బస్సులో కోచింగ్) అని అభివర్ణిస్తున్నారు.ఈ వీడియో వైరల్ కావడంతో క్రికెట్ ఫ్యాన్స్, నిపుణులు రెండు వర్గాలుగా విడిపోయారు. కొందరు నెటిజన్లు గంభీర్ తీరును తప్పుబడుతున్నారు. "కెమెరాల ముందు ఇలా ప్రదర్శించడం ఆపండి. ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసం ఎలా నింపాలో రోహిత్ శర్మను చూసి నేర్చుకోండి" అని ఓ నెటిజన్ కామెంట్ చేశారు. మరికొందరు మాత్రం గంభీర్ దూకుడును సమర్థిస్తున్నారు. వరుసగా విఫలమవుతున్న ఆటగాళ్లకు ఇలాంటి హెచ్చరికలు అవసరమని వారు భావిస్తున్నారు.దక్షిణాఫ్రికా విధించిన 188 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో అభిషేక్ శర్మ కేవలం 15 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్ చేరాడు. టోర్నీ ఆరంభం నుంచి అతను ఆశించిన స్థాయిలో రాణించలేకపోతున్నాడు. దీనివల్ల భారత టాపార్డర్‌పై విపరీతమైన ఒత్తిడి పెరుగుతోంది. మేనేజ్మెంట్ అతనిపై నమ్మకం ఉంచినప్పటికీ.. అభిషేక్ ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోలేకపోతున్నాడు.ఫిబ్రవరి 26న చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జింబాబ్వేతో భారత్ తలపడనుంది. సెమీఫైనల్ రేసులో నిలవాలంటే భారత్ ఈ మ్యాచ్‌లో కచ్చితంగా గెలవాలి. గంభీర్ తీసుకున్న క్లాస్ ప్రభావం అభిషేక్ బ్యాటింగ్‌పై కనిపిస్తుందా? లేదా వచ్చే మ్యాచ్‌లో అతడిని పక్కన పెట్టి కొత్త ఓపెనర్‌ను బరిలోకి దింపుతారా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# పాకిస్తాన్‌కు'డూ ఆర్ డై' పరీక్ష!

టీ20 ప్రపంచకప్ 2026 సూపర్-8 పోరు రసవత్తరంగా మారుతోంది. సెమీఫైనల్ బెర్తులే లక్ష్యంగా జట్లు హోరాహోరీగా తలపడుతున్నాయి. ఈ క్రమంలో గ్రూప్ దశలో ఒడిదుడుకులు ఎదుర్కొన్న ఇంగ్లాండ్.. ఇప్పుడు పాకిస్థాన్‌ను ముంచేయడానికి సిద్ధమైంది. మంగళవారం జరగనున్న ఈ కీలక మ్యాచ్‌కు ముందు ఇంగ్లీష్ ఆల్‌రౌండర్ లియామ్ డాసన్ ఆత్మవిశ్వాసం వ్యక్తం చేస్తూ ప్రత్యర్థికి సవాల్ విసిరారు.సూపర్-8లో తమ మొదటి మ్యాచ్‌లో శ్రీలంకను 51 పరుగుల తేడాతో ఓడించిన ఇంగ్లాండ్ మంచి ఊపులో ఉంది. కేవలం 146 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కాపాడుకుంటూ లంకను 95 పరుగులకే కుప్పకూల్చడం ఆ జట్టు బౌలింగ్ బలాన్ని నిరూపించింది. మరోవైపు న్యూజిలాండ్‌తో జరగాల్సిన పాకిస్తాన్ తొలి మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కావడంతో ఆ జట్టుకు కేవలం ఓ పాయింట్ మాత్రమే లభించింది. సెమీస్ రేసులో నిలవాలంటే పాకిస్తాన్‌కు ఇంగ్లాండ్‌పై విజయం అత్యవసరం.పల్లెకెలె పిచ్ స్పిన్నర్లకు అనుకూలిస్తుండటంతో ఇంగ్లాండ్ తన స్పిన్ అస్త్రాలను సిద్ధం చేసుకుంది. శ్రీలంకపై ఇంగ్లాండ్ స్పిన్నర్లు 10 వికెట్లకు గాను 7 వికెట్లు పడగొట్టి సత్తా చాటారు. దీనిపై లియామ్ డాసన్ మాట్లాడుతూ.. "మా జట్టులో విభిన్న రకాల స్పిన్నర్లు ఉన్నారు. విల్ జాక్స్, ఆదిల్ రషీద్, నేను (డాసన్) ముగ్గురం భిన్నమైన శైలిలో బౌలింగ్ చేస్తాం. పాకిస్తాన్‌పై బ్యాటింగ్‌కు అనుకూలమైన వికెట్ లభించినా, దానికి తగ్గట్లుగా మా వ్యూహాలు సిద్ధంగా ఉన్నాయి" అని ధీమా వ్యక్తం చేశారు.

పాక్ స్పిన్ అటాక్ కూడా తక్కువేం కాదు!

పాకిస్తాన్ కూడా స్పిన్ విభాగంలో పటిష్ఠంగానే కనిపిస్తోంది. ఉస్మాన్ తారిక్ నేతృత్వంలో షాదాబ్ ఖాన్, మొహమ్మద్ నవాజ్, అబ్రార్ అహ్మద్ వంటి నాణ్యమైన స్పిన్నర్లు ఇంగ్లాండ్ బ్యాటర్లను ఇబ్బంది పెట్టే అవకాశం ఉంది. పిచ్ నెమ్మదించే కొద్దీ పాక్ స్పిన్నర్లు మరింత ప్రమాదకరంగా మారుతారని విశ్లేషకులు భావిస్తున్నారు.టీ20ల్లో పాకిస్తాన్‌పై ఇంగ్లాండ్‌కు తిరుగులేని రికార్డు ఉంది. ఇప్పటివరకు ఈ రెండు దేశాల మధ్య 31 అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లు జరగగా.. అందులో ఇంగ్లాండ్ ఏకంగా 21 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. పాకిస్తాన్ కేవలం 9 మ్యాచ్‌ల్లో మాత్రమే గెలిచింది (ఒక మ్యాచ్ ఫలితం తేలలేదు)."గ్రూప్ దశలో నేపాల్, స్కాట్లాండ్‌పై గెలవడానికి మేము చాలా కష్టపడాల్సి వచ్చింది. వెస్టిండీస్ చేతిలో కూడా ఓడిపోయాం. కానీ ప్రస్తుతం మా జట్టు సరైన ఫామ్‌లో ఉంది. శ్రీలంకపై మా ప్రదర్శన చూశాక మేము చాలా పటిష్ఠంగా ఉన్నామని అర్థమవుతోంది." అని లియామ్ డాసన్ తెలిపాడు. సెమీఫైనల్ బెర్తు ఖాయం చేసుకోవాలంటే ఇంగ్లాండ్‌కు ఈ విజయం ముఖ్యం. అదే సమయంలో పాకిస్తాన్ ఓడిపోతే వారి సెమీస్ ఆశలు దాదాపు గల్లంతైనట్లే. ఈ 'డూ ఆర్ డై' మ్యాచ్‌లో గెలుపు ఎవరిని వరిస్తుందో చూడాలి!

# బ్లడీ ఫైర్ స్టార్టర్..బ్లడీ రోమియో నెం.1 గ్యాంగ్‌స్టర్!




బ్యాక్ టు బ్యాక్ విభిన్నమైన కథలని ఎంచుకుంటూ కొత్త తరహా సినిమాలకు శ్రీకారం చుడుతున్నారు నేచురల్ స్టార్ నాని. గత ఏడాది -హిట్:ది థర్డ్ కేస్-తో బ్లాక్ బస్టర్ హిట్‌ని సొంతం చేసుకుని మాస్, క్లాస్ ఆడియన్స్‌ని ఆకట్టుకున్న నాని ఈ ఏడాది మాస్ ప్రేక్షకుల్నే టార్గెట్ చేసినట్టున్నాడు. రెండు క్రేజీ మాసీవ్ యాక్షన్ డ్రామాలతో అభిమానుల్ని సర్‌ప్రైజ్ చేయబోతున్నాడు. -దసరా- ఫేమ్ శ్రీకాంత్ ఓదెలతో -ది ప్యారడైజ్- మూవీతో, సరికొత్త గెటప్‌తో రూపొందుతున్న రా అండ్ రస్టిక్ ఫిల్మ్‌తో ఆడియన్స్‌ని ఆకట్టుకోవడానికి రెడీ అవుతున్నాడు.దీనితో పాటు మరో క్రేజీ యాక్షన్ డ్రామాకు శ్రీకారం చుడుతున్న విషయం తెలిసిందే. రీసెంట్‌గా పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ అభిమానుల్ని -ఓజీ- మూవీతో థ్రిల్ చేసిన యంగ్ అండ్ టాలెంటెడ్ డైరెక్టర్ సుజీత్ డైరెక్షన్‌లో స్టైలిష్ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామాని చేస్తున్న విషయం తెలిసిందే. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై వెంకట్ బోయినపల్లి ఈ మూవీని నిర్మిస్తున్నారు. గురువారం (ఫిబ్రవరి 24) నేచురల్ స్టార్ నాని పుట్టిన రోజు సందర్భంగా టైటిల్‌ని ప్రకటిస్తూ బ్లడ్ ఫైర్ స్టార్టర్ అంటూ ఓ అనౌన్స్‌మెంట్ వీడియోని రిలీజ్ చేశారు.ఈ మూవీకి ముందు నుంచి వినిపిస్తున్న -బ్లడీ రోమియో- అనే టైటిల్‌ని ఫైనల్ చేశారు. ఈ సందర్భంగా విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ వీడియో సినీ లవర్స్‌ని, నాని అభిమానుల్ని విశేషంగా ఆకట్టుకుంటోంది. ఇందులో నాని గ్యాంగ్ స్టర్‌గా కనిపించనున్నాడు. యూనిమేటెడ్ ఏఐ వీడియో ఆసక్తికరంగా సాగుతూ సినిమా ఎలా ఉండబోతోందనే క్లారిటీ ఇచ్చింది. గ్యాంగ్ స్టర్స్ డెన్ ని చూపిస్తూ ..ఎలా జరిగింది? షూటింగా.. అని ఓ వ్యక్తి అడిగితే వెన్నెల కిషోర్ -కాదు కూకింగ్- అనే వాయిస్‌తో దీన్ని మొదలు పెట్టారు.ఏంటా రెసిపీ అంటే చిటికెడు కరుణ..పిడికెడు కోపం..బారెడు భీభత్సం...సరిపోయేంత..ఛఛ..సారీ మతిపోయేంత ప్రేమ... ఒక్కడు మిగిలాడు..- అంటూ ఈ మూవీలో విలన్స్ డెన్‌లో నాని చేసే భీభత్సం గురించి చిన్న ఇంట్రో ఇచ్చారు. ఈ వీడియోని చూస్తుంటే సినిమా ఓ రేంజ్‌లో యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా భీభత్సం సృష్టించేలా ఉంది. పాన్ ఇండియా రేంజ్‌లో భారీ బడ్జెట్‌తో ఈ మూవీని తెరపైకి తీసుకొస్తున్నారు ప్రొడ్యూసర్ వెంకట్ బోయినపల్లి. వీడియో ఎండింగ్‌లో నాని నంబర్ వన్ గ్యాంగ్ స్టార్ అంటూ చూపించి సినిమాపై హైప్‌ని క్రియేట్ చేశారు.ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ సమ్మర్‌లో ప్రారంభం కాబోతోంది. బాలీవుడ్ డ్రీమ్ గాళ్ మాధురీ దీక్షిత్ ఓ కీలక పాత్రలో నటిస్తుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఇక నానికి జోడీగా క్రేజీ హీరోయిన్ నటిస్తుందని తెలుస్తోంది. ఈ క్యారెక్టర్ కోసం ప్రస్తుతం ఇద్దరి పేర్లు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. అందులో ఒకరు -యానిమల్- బ్యూటీ త్రిప్తి దిమ్రీ కాగా మరొకరు బుట్టబొమ్మ పూజా హెగ్డే. ఈ ఇద్దరిలో ఎవరు ఫైనల్ అవుతారన్నది త్వరలోనే క్లారిటీ రానుంది. సమ్మర్‌లో భారీ స్థాయిలో ప్రారంభః కానున్న ఈ మూవీ వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది.

# 'రూల్స్ అన్నీ బ్రేక్ చేశా'.. నాని బర్త్ డే వేళ ఓదెల

టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని బర్త్ డే సందర్భంగా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. కెరీర్ లో స్పెషల్ పర్సన్ గా నిలిచిన నానిపై ఉన్న ప్రేమ, గౌరవం, నమ్మకాన్ని వ్యక్తం చేస్తూ ఆయన రాసిన నోట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ముఖ్యంగా వీరిద్దరూ కలిసి ది ప్యారడైజ్ మూవీ చేస్తున్న వేళ.. ఆయన నోట్ చక్కర్లు కొడుతోంది.శ్రీకాంత్ ఓదెల తన నోట్ లో "నాని అన్నా... నువ్వు ప్రతిసారి 'నీ ఇష్టం శ్రీకాంత్' అని చెప్పినప్పుడల్లా నాకు అది 'ఐ ట్రస్ట్ యూ'లా వినిపిస్తుంది. ఆ నమ్మకమే నన్ను ప్రతి క్షణం భయపెడుతుంది. ఆ విశ్వాసానికి తగినట్టుగా నా రక్తం, ఆత్మ మొత్తం ది ప్యారడైజ్ కోసం పెట్టాలని అనిపిస్తుంది" అంటూ ప్రారంభించారు. ఒక దర్శకుడిగా తన జర్నీలో నాని ఇచ్చిన ఫ్రీడమ్, సపోర్ట్, ఎంకరేజ్మెంట్ గురించి ఆయన ఎంతో భావోద్వేగంగా గుర్తుచేశారు.సినిమా నిర్మాణంలో తాను నాని విధానాలు ఎన్నోసార్లు మార్చేశానని శ్రీకాంత్ ఓదెల తెలిపారు. పని రోజుల షెడ్యూల్ నుంచి రిలీజ్ డేట్ వరకు కూడా వర్కింగ్ స్టైల్ నుంచి మేకింగ్ ప్యాటర్న్ వరకూ అనేక రూల్స్ బ్రేక్ చేశానని ఒప్పుకున్నారు. 'ప్రతి సారి నేను నిన్ను బ్రేక్ చేసినా.. నువ్వు నన్నే బిల్డ్ చేశావు అన్నా. నేను ఈరోజు ఉన్న స్థాయికి రావడానికి కారణం నువ్వే' అంటూ కృతజ్ఞత వ్యక్తం చేశారు.సినిమా కోసం నానికి బ్రెయిడ్స్ వేయమన్నా, చేతిపై టాటూ వేయమన్నా, ఎన్ని రీటేక్స్ తీసినా ఆయన ఎప్పుడూ ఒకే మాట చెప్పేవారని.. 'ఓకే రా... నీ ఇష్టం'.. ఆ మాటే తనకు ధైర్యమిచ్చిందని చెప్పారు. ఆ విశ్వాసం వల్లే తాను మరింత బాధ్యతగా పనిచేస్తున్నానని తెలిపారు. ఆ నమ్మకానికి తగిన ఫలితం ఇవ్వాలనే తపనతో 'ది ప్యారడైజ్'ను తీర్చిదిద్దుతున్నానని పేర్కొన్నారు.'నన్ను నమ్మిన నా ధరణి... మళ్లీ నన్ను నమ్ముతున్న నా జడల్' అంటూ సినిమా పాత్రల పేర్లు ప్రస్తావించారు శ్రీకాంత్. నాని తనకు కేవలం హీరో మాత్రమే కాదని, జీవితాంతం రుణపడి ఉండే అన్నయ్య లాంటివాడని ఎమోషనల్ గా తెలిపారు. చివరగా 'హ్యాపీ బర్త్ డే నాని అన్నా... జీవితాంతం నీకు రుణపడి ఉంటాను' అంటూ తన ప్రేమను వ్యక్త పరిచారు. అదే సమయంలో శ్రీకాంత్ షేర్ చేసిన పిక్ కూడా వైరల్ గా మారింది. సెట్స్ లో విజువల్స్ చూస్తున్న ఫోటో అందరినీ ఆకట్టుకుంటోంది.ఇక ఫ్యాన్స్ కూడా ఆ సందేశాన్ని షేర్ చేస్తూ, నాని- శ్రీకాంత్ ఓదెల బంధాన్ని అభినందిస్తున్నారు. డైరెక్టర్-- యాక్టర్ మధ్య ఉన్న ఆ నమ్మకం, అనుబంధం 'ది ప్యారడైజ్' సినిమాపై అంచనాలను మరింత పెంచుతోంది. ఎమోషనల్ జర్నీ సిల్వర్ స్క్రీన్ పై ఎలా కనిపిస్తుందో చూడాలని ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరి ప్యారడైజ్ మూవీ ఎలా ఉంటుందో.. నానికి శ్రీకాంత్ ఎలాంటి హిట్ ఇస్తారో వేచి చూడాలి.



# ఈ హీరోయిన్.. మన స్టార్ హీరో చుట్టమా?



టాలీవుడ్‌లో ఇప్పుడు ఒక కొత్త తెలుగు అమ్మాయి పేరు ట్రెండింగ్ లిస్టులోక్ వచ్చేసింది. రైటర్ పద్మభూషణ్, మ్యాడ్ వంటి సినిమాలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆ బ్యూటీ, ఇప్పుడు కోలీవుడ్‌లో కూడా సత్తా చాటుతోంది. ప్రస్తుతం కిరణ్ అబ్బవరం సరసన 'చెన్నై లవ్ స్టోరీ'లో నటిస్తూ బిజీగా ఉన్న ఈ భామపై ఒక్కసారిగా అందరి దృష్టి పడింది. దానికి కారణం ఆమె యాక్టింగ్ మాత్రమే కాదు, రీసెంట్ గా జరిగిన ఒక అవార్డ్ ఫంక్షన్ లో ఆమె పక్కన ఒక స్టార్ హీరో కనిపించడమే.కేరళలోని కొచ్చిలో జరిగిన ఫిలింఫేర్ అవార్డ్స్ వేడుకలో ఒక ఆసక్తికరమైన సీన్ కనిపించింది. ఆ ఫోటోలు, వీడియోలు చూస్తుంటే ఈ యంగ్ హీరోయిన్‌కి అల్లు ఫ్యామిలీతో ఏదో చుట్టరికం ఉన్నట్లు అర్థమవుతోంది. అసలు ఆమె బ్యాక్‌గ్రౌండ్ ఏంటి? ఇంత సడన్ గా ఆమె ఒక స్టార్ హీరో పక్కన అంత క్లోజ్ గా ఎలా కనిపించింది? అని నెటిజన్లు తెగ ఆరా తీస్తున్నారు. సోషల్ మీడియాలో ఇప్పుడు ఆ హీరోయిన్ గురించి జరుగుతున్న చర్చ అంతా ఇంతా కాదు.అసలు విషయం ఏంటంటే, ఆ అవార్డ్ ఫంక్షన్‌లో లెజెండరీ హీరో మమ్ముట్టి పక్కన తెలుగు హీరోయిన్ శ్రీ గౌరి ప్రియ రెడ్డి నిలబడి ఉండగా, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అక్కడికి వచ్చారు. మమ్ముట్టికి ఆమెను పరిచయం చేస్తూ, "ఈమె నా రిలేటివ్" అని బన్నీ చెప్పడం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. ఒక స్టార్ హీరో స్వయంగా ఆమె తన బంధువు అని చెప్పడంతో ఒక్కసారిగా శ్రీ గౌరి ప్రియ పేరు సెన్సేషన్ అయ్యింది.అయితే బన్నీ అన్న మాటకు రకరకాల అర్థాలు వెతుకుతున్నారు నెటిజన్లు. ఆమె టాలీవుడ్ అమ్మాయి కాబట్టి మర్యాదపూర్వకంగా అలా అన్నారా? లేక నిజంగానే అల్లు అర్జున్ భార్య స్నేహ రెడ్డికి ఆమె దగ్గరి చుట్టమా? అనే డౌట్స్ వస్తున్నాయి. అల్లు అర్జున్ భార్య పేరులో కూడా రెడ్డి అని ఉండటంతో, స్నేహ రెడ్డి వైపు నుంచి ఆమెకు బంధుత్వం ఉండవచ్చని చాలా మంది ఫిక్స్ అయిపోతున్నారు. ఏదేమైనా బన్నీ స్వయంగా "రిలేటివ్" అని స్టేట్‌మెంట్ ఇవ్వడం ఆమె కెరీర్‌కి పెద్ద ప్లస్ పాయింట్ అవ్వబోతోంది.ఇప్పటికే తన నటనతో మంచి ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న శ్రీ గౌరి ప్రియకి, ఇప్పుడు ఐకాన్ స్టార్ ఫ్యాన్స్ సపోర్ట్ కూడా తోడయ్యేలా ఉంది. ఒక యంగ్ హీరోయిన్ కి ఇంత పెద్ద స్టార్ సపోర్ట్ ఉండడం అంటే అది మామూలు విషయం కాదు. అల్లు అర్జున్ తో ఉన్న ఈ బంధంతో ఆమెకు మరిన్ని భారీ ప్రాజెక్టులు వచ్చే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. తెలుగు అమ్మాయిలకు ఛాన్సులు రావు అనే మాటను ఈమె తిరగరాస్తున్నట్లు కనిపిస్తోంది.ఏదేమైనా శ్రీ గౌరి ప్రియ రెడ్డి వెనుక ఉన్న ఈ చుట్టరికం మిస్టరీ త్వరలోనే పూర్తిస్థాయిలో రివీల్ అయ్యే ఛాన్స్ ఉంది. బన్నీ అంత కాన్ఫిడెంట్‌గా పరిచయం చేశారంటే దగ్గరి బంధుత్వమే ఉన్నట్లు అర్థమవుతోంది. కిరణ్ అబ్బవరం సినిమాతో పాటు ఆమె చేయబోయే నెక్స్ట్ సినిమాలు ఏ రేంజ్ లో సక్సెస్ అవుతాయో చూడాలి. మరి ఈ క్రేజీ రిలేషన్ గురించి శ్రీ గౌరి ప్రియ ఏమైనా క్లారిటీ ఇస్తుందేమో వేచి చూడాల్సిందే.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM